



సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు

# చైతన్యరథం

e-paper



సంకలనం : తెలుగుదేశం పార్టీ

18 సెప్టెంబర్ 2022 ఆదివారం – అమరావతి

సంపుటి : 1 సంచిక : 217


## గుడివాడా... పారిశ్రామికాభివృద్ధి అంటే

# గంజాయి పంట అనుకుంటివా?

- కాలుష్యంపై యనమల లేఖరాస్తే... పరిశ్రమలకు టిడిపి వ్యతిరేకమంటారా?
- పరిశ్రమల ఏర్పాటుపై ప్రతిపక్షంలో ఒకమాట... అధికారంలోకి వచ్చాక మరో మాట
- మీ ముఖ్యమంత్రికి ఎన్ని నాల్కలు అమర్నాథ్?
- విశాఖ ఏజన్సీలో గంజాయి పంట తప్ప... మూడున్నరేళ్లలో ఒక్క ఇండస్ట్రీ తెచ్చారా?
- వేలాదిమందికి ఉపాధి కల్పించే... అమర్ రాజా, జువారీ సిమెంట్స్ సంస్థలకు తాళాలు
- జగన్ రెడ్డి సైకోయిజానికి బలైన కర్మాగారాలెన్నో!




4,5

## అంతిమ విజయం న్యాయానిదే!

అధర్మం అంతర్జాతీయ కోర్టుకు వెళ్ళినా అంతిమ విజయం న్యాయానిదే.

\- నారా లోకేష్



(అమరావతి రాజధానిపై హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ సుప్రీం కోర్టుకు వెళ్ళిన జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం)

# నాగరికతకు మూలపురుషుడు విశ్వకర్మ

సర్వలోకాల సృష్టికర్త...వృత్తి పనివారల ఆద్యుడు

ఎన్నో ప్రాచీన నగరాలను నిర్మించిన రూపశిల్పి

విజయవాడలో కొల్లు రవీంద్ర నివాళులు



విశ్వకర్మ చిత్రపటానికి చంద్రబాబునాయుడు ఘన నివాళి



5

| టిడిపి-వైసీపీ మూలధన వ్యయ వివరాలు | | | | |
|---|---|---|---|---|
| ఆర్థిక సం. | మొత్తం బడ్జెట్ అంచనాలు | మూలధన వ్యయ కేటాయింపులు (రూ.కోటలో) | వాస్తవ వ్యయం(కోట్లలో) | మూడేళ్ల సగటు |
| 2016-17 | 1,13,048 | 15,388 | 15,180(98.65%) | 76.58% (టిడిపి మూడేళ్లలో) |
| 2017-18 | 1,35,688 | 21,959 | 13,490(61.66%) | |
| 2018-19 | 1,91,063 | 28,678 | 19,976(69.66%) | |
| 2019-20 | 2,27,974 | 32,293 | 12,242(37.91%) | 53.58% (వైసీపీ మూడేళ్లలో) |
| 2020-21 | 2,24,789 | 29,907 | 18,974(63.44%) | |
| 2021-22 | 2,29,779 | 31,198 | 18,529(59.39%) | |

## మూల ధన వ్యయం టిడిపి హయాంలో

# 23 శాతం ఎక్కువ


"అసెంబ్లీ సాక్షిగా జగన్‌రెడ్డి తప్పుడు లెక్కలు" అనే శీర్షికన 17-09-2022న చైతన్యరథం మొదటి పేజిలో ప్రచురించిన వార్తలో మూల ధన వ్యయం టిడిపి హయాంలో 23 శాతం ఎక్కువకు బదులుగా తక్కువ అని ప్రచురితమైనది. ఇందుకు సంబంధించిన వివరాలుపై పట్టికలో ఇచ్చాము. టిడిపి నాయకులు, కార్యకర్తలు, పాఠకులు ఈ విషయాన్ని గమనించ వలసిందిగా కోరుతున్నాము.

ఇట్లు,

ఎడిటర్. చైతన్య రథం

## జాతీయం

### చీతాలను కునో జాతీయ పార్కులోకి వదిలిన ప్రధాని మోదీ



6

## అంతర్జాతీయం

### ఉక్రెయిన్ సైనికుల్లో స్ఫూర్తి నింపిన సంగీత కళాకారుడు



7

# మహాపురుషుడి మైలురాళ్లు




## పట్టాదారు పాస్ పుస్తకాలు

రైతాంగం తమ భూముల
వివరాల కోసం రెవెన్యూ
అధికారుల పై ఆధారపడకుండా
పట్టాదారు పాస్ పుస్తకాలు
ఇచ్చి యాజమాన్య హక్కుని
కల్పించిన
అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్ధన్

# మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ



## యువతకు ఉపాధి...

ఆత్మవిశ్వాసంతో
యువత ముందుకెళ్లేలా
1996 ఏప్రిల్‌లో
మండల కమిటీలు ఏర్పరచి
50 వేల ఉద్యోగాలు
కల్పించారు
మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్

# అసెంబ్లీ సాక్షిగా అప్పులపై జగన్ రెడ్డి తప్పుడు లెక్కలు

| సంవత్సరం | అప్పులు | గ్యారంటీలు | బడ్జెట్లో చూపని అప్పులు | మొత్తం రూ.కోట్లలో |
|---|---|---|---|---|
| 02-06-2014 | రూ.1,35,912 | రూ.7,059 | .... | రూ.1,42,971 |
| 31-03-2019 | రూ.2,57,510 | రూ.49,442 | .... | రూ.3,06,952 |
| 31-03-2022 | రూ.4,08,000 | రూ.1,32,660 | రూ.92,548 | రూ.6,33,208 |
| 2022-2023 | రూ.41,603 | | | |

(2019-20 కాగ్ ఆడిట్ నివేదిక /2020-21 ఆర్థిక నివేదికలు/ పార్లమెంట్‌లో ఇచ్చిన సమాధానాలు ఆధారంగా)

## రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై అంకెల గారడీ

- జగన్ రెడ్డి చెప్పినట్టు ఆర్థిక పరిస్థితి బాగుంటే సంక్షేమంలో ఎందుకు కోతలు కోస్తున్నారు?
- ఉద్యోగుల బకాయిలెందుకు కోతపెట్టారు?
- రోడ్లగుంటలు కూడా ఎందుకు పూడ్చలేరు?
- పంచాయితీ నిధులు రూ.7,660 కోట్లు ఎందుకు దారిమళ్లించారు?

### అబద్దాలు

1. 2022 మార్చి 31 నాటికి పబ్లిక్ డెట్ రూ.3,82,165 కోట్లు
   కార్పొరేషన్ల గ్యారంటీలు అప్పు రూ.1,17,730
   కార్పొరేషన్లు గ్యారంటీలు రూ.4,99,895

2. ఐదేళ్లలో టిడిపి పాలనలో అప్పు రూ.123శాతం పెరిగింది. వైసీపీ పాలనలో 41.83 శాతం మాత్రమే పెరిగాయి.

### వాస్తవాలు

1. రాష్ట్ర పబ్లిక్ డెట్ - 4,13,000 కోట్లు
   కార్పొరేషన్ అప్పులు - 1,53,603 కోట్లు
   కార్పొరేషన్ల నాన్ గ్యారంటీ అప్పులు 87,233 కోట్లు
   పెండింగ్ బిల్లులు - 1,50,000 కోట్లు
   8,03,837 కోట్లు
   -2022 ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు 48,000 కోట్లు
   8,51,937 కోట్లు

2. టిడిపి 5ఏళ్ల పాలనలో చేసిన అప్పు రూ.1,63,981 కోట్లు. అనగా ఏడాదికి సరాసరి అప్పు రూ.32,800 కోట్లు. (ఆధారం కాగ్ ఆడిట్ రిపోర్ట్.
   - వైసీపీ మూడు సంవత్సరాల కాలంలో పెండింగ్ బిల్లులు కాకుండానే రూ.3,67,859 కోట్లు అప్పుచేశారు. అంటే ఏడాదికి సరాసరి రూ.1,11,472 కోట్లు.

## పాదయాత్ర హామీ ఏమైంది జగన్ మోసపు రెడ్డి?

తేది : 10-11-2017
స్థలం : కడప జిల్లా, ఎర్రగుంట
హామీ : పంట నూర్పిడికి ముందే గిట్టుబాటు ధర

95 95% హామీల అమలు అంటే ఇదేనా?




నేడు గిట్టుబాటు ధర లేక చిత్తూరులో టమోటాలు, అనంతపురంలో కర్బూజా, పులివెందులలో అరటి, నెల్లూరులో నిమ్మకాయలు రోడ్డున పారబోస్తున్నారు.

## మాట తప్పి మడమ తిప్పిన జగన్‌రెడ్డి

## గుడివాడా... పారిశ్రామికాభివృద్ధి అంటే...

# గంజాయి పంట అనుకుంటివా?

- కాలుష్యంపై యనమల లేఖరాస్తే... పరిశ్రమలకు టిడిపి వ్యతిరేకమంటారా?
- పరిశ్రమల ఏర్పాటుపై ప్రతిపక్షంలో ఒకమాట... అధికారంలోకి వచ్చాక మరో మాట
- మీ ముఖ్యమంత్రికి ఎన్ని నాల్కలు అమర్నాథ్?
- విశాఖ ఏజన్సీలో గంజాయి పంట తప్ప... మూడున్నరేళ్లలో ఒక్క ఇండస్ట్రీ తెచ్చారా?
- వేలాదిమందికి ఉపాధి కల్పించే... అమర్ రాజా, జువారీ సిమెంట్స్ సంస్థలకు తాళాలు
- జగన్ రెడ్డి సైకోయిజానికి బలైన కర్మాగారాలెన్నో!




(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

తాము పరిశ్రమలకు అవిరళమైన కృషిచేస్తుంటే తెలుగుదేశం పార్టీ అడ్డుకుంటోందని రాష్ట్ర పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్ అసెంబ్లీలో చెబుతుంటే దెయ్యాలు వేదాలు వల్లెవేసినట్లుగా ఉంది. విశాఖపై ఎనలేని ప్రేమ కనబరుస్తూ ఏదో చేద్దామనుకుంటే టిడిపి అడ్డుపడుతోందని చెబుతున్న గుడివాడ అమర్నాథ్ గత మూడేళ్లలో విశాఖ తీరానికి ఒక్క పరిశ్రమ అయినా తేగలిగారా? వైసిపి ప్రభుత్వం విశాఖ ఏజన్సీలో ఒక భారీ పరిశ్రమను మాత్రం తెచ్చింది. అదే ఏజన్సీలో విచ్చలవిడిగా గంజాయి సాగు. దేశంలో ఏ మూల గంజాయి దొరికినా దాని మూలాలు ఆంధ్రప్రదేశ్ బయటపడ్డాయి. విశాఖ ఏజన్సీలో దాదాపు రూ.25వేల కోట్లరూపాయల గంజాయి పంట సాగు చేస్తూ ప్రజల ప్రాణాలను ఫణంగా పెట్టి వైసిపి దొంగలు వేలకోట్లు వెనకేసుకోవడం తప్ప ఈ మూడేళ్లలో ఒక్క పరిశ్రమ అయినా విశాఖకు తేగలిగారా?

## కాకినాడ తీరంలో దివీస్ ఏర్పాటుపై నాడు జగన్ ఏమన్నారు?

తాము కాకినాడ తీరంలో బల్క్ డ్రగ్ పరిశ్రమ తెస్తే తెలుగుదేశం పార్టీ కేంద్రానికి లేఖ రాసి అడ్డుకుందని ఒక అబద్ధాన్ని అందంగా అసెంబ్లీలో వండివర్చారు మంత్రి గుడివాడ. వాస్తవానికి బల్క్ డ్రగ్ కారణంగా తీరంలో పర్యావరణం దెబ్బతిని మత్స్యకారుల జీవనోపాధి దెబ్బతింటుందని, మరోచోట ఈ పరిశ్రమ ఏర్పాటు చేసుకోవాలని మాత్రమే యనమల కేంద్రానికి లేఖ రాస్తే దానిని వక్రీకరించారు.

కాకినాడ తీరంలోని తొండంగిలో టిడిపి ప్రభుత్వ హయాంలో అన్ని భద్రతా చర్యలతో గత ప్రభుత్వ హయాంలో దివీస్ ఫార్మా పరిశ్రమ ఏర్పాటుకు అనుమతి ఇస్తే దాంతో 250 హేచరీలకు ముప్పు ఉందంటూ పాదయాత్రలో గగ్గోలు పెట్టిన జగన్ రెడ్డి... అదే ప్రాంతంలో ఎ2 విజయసాయిరెడ్డి అల్లుడు అరవిందో పేరుతో సొంతలాభం కోసం ప్రమాదకర బల్క్ డ్రగ్ పరిశ్రమకు కేంద్రం నుంచి అనుమతులు తెచ్చుకున్నారు.

టీడీపీ పరిశ్రమలకు వ్యతిరేకం కాదు, రాష్ట్రానికి పరిశ్రమలు తెచ్చింది టీడీపీనే. టిడిపి హయాంలో ఎక్కడా కాలుష్య కారక పరిశ్రమలు తీసుకురాలేదు. అరవిందో బల్క్ డ్రగ్ కంపెనీపై మేం రాసిన లేఖ ఒకసారి చూసుకోండి. కాలుష్యానికి మాత్రమే టిడిపి వ్యతిరేకమని యనమల కేంద్రానికి లేఖరాశారు.

విషపూరిత రసాయనాలతో కూడిన బల్క్ డ్రగ్ పరిశ్రమను అమెరికా, యూరప్ దేశాలలో నిషేధించారు. దీని వల్ల వాటర్ పొల్యూషన్ , ఎయిర్ పొల్యూషన్, ల్యాండ్ పొల్యూషన్ అవుతాయి. ఇటువంటి పరిశ్రమ ఏర్పాటుకు ఏపీ ప్రభుత్వం స్వార్థం కోసం అనుమతులు ఇచ్చింది. లక్షలాది మత్స్యకారుల జీవన విధానంతో ముడిపడిన పరిశ్రమను ఇక్కడ పెట్టి ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతారా?

## అనపర్తిలో కెపిఆర్ ఇండస్ట్రీస్ పై నాడు - నేడు

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం భలభద్రపురంలో గత ప్రభుత్వ హయాంలో కెపిఆర్ ఇండస్ట్రీస్ కు అన్ని భద్రతా చర్యలు పరిశీలించాక టిడిపి ప్రభుత్వం కెపిఆర్ కాస్టిక్ సోడా పరిశ్రమలకు టిడిపి ప్రభుత్వం అనుమతిస్తే పాదయాత్రలో జగన్ విరుచుకుపడ్డారు. పాదయాత్రలో భాగంగా 2018 జులై 14న గొల్లలమామిడాడ చేరిన జగన్ జనాన్ని ఇబ్బంది పెడుతున్న కెపిఆర్ ఇండస్ట్రీస్ పై ఎందుకు చర్య తీసుకోరంటూ నాటి ప్రభుత్వాన్ని నిలదీశారు. అధినేతలకు లంచాలు ముట్టాయంటూ తమ విషపుత్రిక సాక్షిలో తప్పుడు రాతలు రాయించారు.

సరిగ్గా నాలుగేళ్ల తర్వాత ఇదే పరిశ్రమను ఆదిత్య బిర్లాకు చెందిన గ్రాసిమ్ ఇండస్ట్రీస్ టేకోవర్ చేసి కాస్టిక్ సోడా పరిశ్రమ ఏర్పాటుచేస్తే ముఖ్యమంత్రి జగన్ ఈ ఏడాది ఏప్రిల్ 21న నిస్సిగ్గుగా వెళ్లి శంకుస్థాపన చేసివచ్చారు. నాడు ప్రజలకు హానికలిగించే పరిశ్రమ మీరు అధికారంలోకి రాగానే ఏవిధంగా ఉపాధి కల్పించేది మారిందో రెండునాల్కల జగన్ సమాధానమివ్వగలరా?

## కక్షపూరిత విధానాలతో అమర్ రాజా, జువారీ సిమెంట్స్‌పై దాడులు


రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేపడుతున్న అవినీతి, విధ్వంసకర విధానాల కారణంగా పొరుగురాష్ట్రాలకు పారిపోతున్నారన్నది వాస్తవం. దశాబ్దాలుగా రాష్ట్రాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న అమర్ రాజా బ్యాటరీస్, జువారీ సిమెంట్స్ పై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కక్షపూరిత చర్యలతో కాలుష్య నియంత్రణ మండలి ద్వారా గత ఏడాది కరోనా సమయంలో తాళాలు వేశారు. చివరికి ఆ పరిశ్రమ యాజమాన్యాలు హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకొని కొనసాగుతున్నాయి. చిత్తూరు జిల్లా కరకంబాడి, నూనెగుండ్ల పల్లిలో గత ఏడాది ఏప్రిల్ 30వతేదీన కాలుష్యం సాకుతో

(మిగతా వివరాలు 5వ పేజీలో)



# నాగరికతకు మూలపురుషుడు విశ్వకర్మ

- చంద్రబాబునాయుడు ఘన నివాళి
- సర్వలోకాల సృష్టికర్త...వృత్తి పనివారల ఆద్యుడు
- ఎన్నో ప్రాచీన నగరాలను నిర్మించిన రూపశిల్పి
- విజయవాడలో కొల్లు రవీంద్ర నివాళులు



అమరావతి: ప్రాచీనయుగంలోనే నాగరికతకు బీజం వేసిన విశ్వకర్మ నేటితరం యువపరిశోధకులకు ఆదర్శంగా నిలుస్తారని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు కొనియాడారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా సకల వృత్తి కళాకారులకు విశ్వకర్మ భగవానుని అనుగ్రహంతో శుభంకలగాలని చంద్రబాబు ఆకాంక్షించారు. హైదరా బాద్‌లోని తన నివాసంలో విశ్వకర్మ చిత్రపటానికి అధినేత పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్వలోకాల సృష్టికర్తగా, ఆహార ప్రదాతగా, దేవశిల్పిగా పూజలందుకునే విరాట్ విశ్వకర్మ జయంతి సందర్భంగా విశ్వకర్మ భగవాన్ ను పూజించారు. సకల కళలకు, రకరకాల వృత్తులకు ఆద్యుడు, నాగరికతకు మూలపురుషుడు విశ్వకర్మ ఆద్యుడని అన్నారు.

**విజయవాడలో ఘనంగా జయంతి వేడుకలు**

విజయవాడలోని జిల్లా పార్టీ కార్యాలయంలో విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, పొలిట్బ్యూరో సభ్యులు, బీసీ నాయకులు కొల్లు రవీంద్ర పాల్గొని విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సింహాద్రి కనకాచారి మాట్లాడుతూ సకల వేదముల ప్రకారం సర్వలోకాల సృష్టికర్త విశ్వకర్మ, లోకంలోని రకాల వృత్తులకు ఆద్యుడు అని, మహాభారతం విశ్వకర్మను వేయి కళలకు అధినేతగా అభివర్ణించిందని చెప్పారు. విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని అనేక పారిశ్రామిక వాడలో కర్మాగారాలలో పనిముట్లను విశ్వకర్మ ముందుంచి పూజించే సంప్రదాయం నేటికీ ఉందన్నారు. విశ్వకర్మ హిందూ పురాణాల ప్రకారం ఎన్నో పట్టణాలు, నగరాలను నాలుగు యుగాలలో నిర్మించిన మహాపురుషుడని అన్నారు. సత్యయుగంలో దేవతల నివాసం కోసం స్వర్గలోకం, త్రేతాయుగంలో శివునికోసం సువర్ణ లంకను, ద్వాపర యుగంలో ద్వారకా నగరాన్ని, కలియుగంలో హస్తినాపురం తోపాటు ఇంద్ర ప్రస్థానాన్ని నిర్మించారని తెలిపారు. సృష్టి తొలి నాళ్ళ నుండి సుప్రసిద్ధులైన శిల్పకారులు ఐదుగురు ఉన్నారు. ఈ విశ్వకర్మకు జన్మించిన వారే వీరంతా. ఇనుప పని చేసే కమ్మరి, కొయ్య పని చేసే వడ్రంగి, రాగి కంచు ఇత్తడి పని చేసే తామ్ర కారుడు, శిల్పాలను చెక్కే స్థపతి. చివరిగా బంగారం పనిచేసే స్వర్ణకారుడు వీరందరూ విశ్వకర్మకు జన్మించిన వారేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాత జయప్రకాష్ నారాయణ, రాష్ట్ర పార్టీ కార్యదర్శి సాదరబోయిన ఏడుకొండలు, విశ్వబ్రాహ్మణ రాష్ట్ర పౌరోహిత సంఘం అధ్యక్షులు గోవర్ధన శాస్త్రి, రాష్ట్ర బి సి సెల్ ఉపాధ్యక్షులు దివి ఉమామహేశ్వరరావు, డివిజన్ అధ్యక్షులు గొల్లపూడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## పబ్జీ గేమ్‌కు తప్ప మరో ఆటకు విలువలేదా జగన్ రెడ్డీ?

- నేషనల్ గేమ్స్ క్రీడాకారులకు ఎందుకు భరోసా ఇవ్వలేదు?
- ముఖ్యమంత్రికి యువనేత నారా లోకేష్ సూటి ప్రశ్న



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా చాలా మెరుగైన స్థితిలో ఉందని జగన్ రెడ్డి నిన్న అసెంబ్లీలో చెప్పారు. అటు వంటప్పుడు రాష్ట్రం నుండి నేషనల్ గేమ్స్‌లో పాల్గొంటున్న సుమారు 300 మంది క్రీడాకారులు, కోచ్‌లు & మేనేజర్లకు ఇప్పటివరకు ఎలాంటిఆర్థిక భరోసా ఎందుకు ఇవ్వలేకపోయారు జగన్‌రెడ్డీ అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రశ్నించారు. నేషనల్ గేమ్స్‌కు వెళ్తుంటే క్రీడాకారులకు కనీసం ఒక్కరోజు శిక్షణ కూడా ఇవ్వలేదని, గుజరాత్ వెళ్లేందుకు క్రీడాకారుల ప్రయాణానికి రిజర్వేషన్లు కూడా చేయించలేదని అంటున్నారు. దొంగాటలు, దోపిడీ ఆటలు, బూతు గేమ్స్, మీరు ఆడుకునే పబ్జీ గేమ్ తప్ప మీ దృష్టిలో మిగతా క్రీడలకు విలువ లేదా జగన్ రెడ్డీ? ఎలాగూ మీరు, మీవాళ్లు ఏపీ పరువు తీస్తున్నారు. కనీసం క్రీడాకారులను ప్రోత్సహిస్తే... వారన్నా పోయిన రాష్ట్రం పరువు కాపాడి తెచ్చే వీలుంది కదా! కాబట్టి వెంటనే వారికి నిధులు మంజూరు చేసి... వాళ్ళంతా ఆత్మవిశ్వాసంతో పోటీల్లో పోరాడేలా ప్రోత్సహించాలని లోకేష్ విజ్ఞప్తి చేశారు.

## గుడివాడా... పారిశ్రామికాభివృద్ధి అంటే... గంజాయి పంట అనుకుంటివా?

(4వ పేజీ తరువాయి)

నోటీసులిచ్చి 24గంటలు తిరగకముందే మే 1వతేదీన విద్యుత్ అధికారులను పంపి పవర్ కట్ చేయించారు. సుమారు మూడున్నర దశాబ్దాలుగా చిత్తూరు జిల్లాలో ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షమందికి ఉపాధి కల్పిస్తూ ఏడాదికి పదివేల కోట్లరూపాయల టర్నోవర్ కలిగిన అమర్ రాజా సంస్థ ఏడాదికి పన్నుల రూపంలోనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు 2,400 కోట్లరూపాయలు చెల్లిస్తోంది. ఈ కంపెనీ అధినేత గల్లా జయదేవ్ అమరావతి రాజధానికి మద్దతుగా ఉద్యమిస్తున్నారని కక్షపెంచుకొని వేలాది కార్మికుల పొట్టగొట్టేందుకు కూడా జగన్ రెడ్డి ప్రభుత్వం వెనుకాడలేదు. పైగా ఆ పరిశ్రమ పోతామంటే దణ్ణంపెట్టి పొమ్మంటామని సకలశాఖ మంత్రి సజ్జల అప్పట్లో బరితెగించి మాట్లాడారు.

కడప జిల్లా ఎర్రగుంట్లలో 5.4 మిలియన్ టన్నుల సామర్థ్యంతో విజయవంతంగా నడుస్తూ సుమారు 10వేలమందికి ఉపాధి కల్పిస్తున్న జువారీసిమెంట్స్...తమ భారతీ సిమెంట్స్‌కు పోటీగా ఉందన్న కక్షతో పిసిబితో నోటీసులు జారీచేయించి పవర్ కట్ చేయించారు. చివరకు ఆ సంస్థవారు నానా అగచాట్లు పడి హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారు.

గుంటూరు, చిత్తూరు జిల్లాల్లో దిగ్విజయంగా నడుస్తూ 1100 కోట్ల టర్నోవర్ కలిగి దిగ్విజయంగా నడుస్తున్న సంగం డెయిరీపై ఎసిబితో దాడులు చేయించి ప్రైవేటు డైరీ అమూల్ కు లబ్ది చేకూర్చేందుకు కుట్ర పన్నారు. జె ట్యాక్స్, రాజకీయ కక్షలతో కోసం ప్రకాశం జిల్లాలో వేలామందికి ఉపాధి కల్పించే గ్రానైట్ పరిశ్రమలపై దాడులునిర్వహించి రూ.2వేల కోట్లరూపాయల జరిమానాలు విధించారు. జగన్ రెడ్డి కక్షపూరిత విధానాల కారణంగా ఎన్నో గ్రానైట్ పరిశ్రమలు మూతపడి వేలాదిమంది గ్రానైట్ కార్మికులు రోడ్డునపడ్డారు. రాష్ట్రంలో మొత్తంగా గత 40 నెలల జగన్ రెడ్డి పాలనలో 10లక్షల కోట్లరూపాయల విలువైన పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు తరలిపోయాయన్నది వాస్తవం.




# చీతాలను కునో జాతీయ పార్కులోకి వదిలిన ప్రధాని మోదీ

## 70 ఏళ్ల తరువాత మన దేశంలో అడుగుపెట్టిన అరుదైన వన్యప్రాణులు

భోపాల్:నమీబియాలోని విండ్‌హాక్ నుంచి వచ్చిన 8 చీటాలను మధ్యప్రదేశ్ షియోపూర్ జిల్లాలోని కునో-పాల్పుర్ జాతీయ పార్కులో ప్రత్యేక క్వారంటైన్ ఎన్‌క్లోజర్‌లోకి ప్రధాని నరేంద్ర మోదీ శనివారం వదిలిపెట్టారు. అవి పార్కులోకి వెళుతుండగా ఆయనే కెమెరాతో ఫొటోలు తీశారు. మన దేశంలో 1952లో అంతరించినట్లు ప్రకటించిన చిరుత జాతీకి చెందినవి ఇవి. 4 నుంచి 6 ఏళ్ల వయసున్న అయిదు ఆడ, మూడు మగ చీతాలను ఇక్కడకు తీసుకువచ్చారు. చీతాలను శాటిలైట్ ద్వారా పర్యవేక్షించేందుకు వాటికి రేడియో కాలర్లను ఏర్పాటు చేశారు. పార్కులో కూడా పర్యవేక్షించే బృందాలను ఏర్పాటు చేశారు. దాదాపు 70 సంవత్సరాల తరువాత ఈ అరుదైన జాతి వన్య ప్రాణులు మళ్లీ మన దేశంలోకి అడుగుపెట్టాయి. ప్రధాని మోదీ 72వ పుట్టిన రోజునాడే ఈ చితా ప్రాజెక్టుకును ఆయన ప్రారంభించారు.



### నమీబియా నుంచి వచ్చిన చీతాలు

ఆఫ్రికాలోని నమీబియా నుంచి ప్రత్యేక విమానం లో శనివారం ఉదయం మధ్యప్రదేశ్‌లోని గ్రాలియర్ లో దిగిన ఈ చీతాలకు కేంద్ర పౌరవిమానయాన శాఖా మంత్రి జ్యోతిరాదిత్య సింధియా స్వాగతం పలికారు. ఆ తరువాత భారత వైమానిక దళానికి చెందిన హెలికాప్టర్లలో కునో జాతీయ పార్కుకు తీసు కువచ్చారు. వీటి తరలింపునకు నమీబియా కేంద్రంగా పనిచేస్తున్న చీతాల సంరక్షణ సంస్థ 'సీసీఎఫ్' భారత్ కు సహకరించింది. మన దేశంలో గతంలో ఆసియా టిక్ చిరుత పులులు ఉండేవి. అయితే ఇవి అంతరిం చిపోయినట్లు 1952లో ప్రభుత్వం ప్రకటించింది.

### చీతాలు మన అతిథులు: ప్రధాని

ఇది చరిత్రాత్మక దినమని, ఈ చీతాలు మన అతి థులని, కునో-పాల్పుర్ నేషనల్ పార్క్ వాటి ఇల్లని ప్రధాన మంత్రి మోదీ చెప్పారు. వీటిని తీసుకురావ దం కోసం ప్రభుత్వం అనేక సంవత్సరాల నుంచి కృషి చేస్తోందని, దీని వెనుక ఎటువంటి రాజకీయ ప్రయో జనం లేదని స్పష్టం చేశారు. నమీబియా నిపుణులతో కలిసి మన శాస్త్రవేత్తలు పని చేశారని, మన శాస్త్రవేత్త లు దక్షిణాఫ్రికాకు వెళ్ళారని, అక్కడివారు ఇక్కడికి వచ్చారని వివరించారు. మన దేశంలో వీటికి అను వైన స్థలం కోసం అన్వేషించి, చివరకు కునో పార్కును ఎంపిక చేసినట్లు తెలిపారు. స్వాతంత్ర్య అమృతోత్స వాలను జరుపుకుంటున్న సమయంలో వీటిని తీసు కొచ్చామని, నూతన శక్తితో వీటిని పరిరక్షిస్తామన్నా రు. ఈ కార్యక్రమంలో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కూడా పాల్గొన్నారు.

కాగా, చీతాలను భారత్‌కు తీసుకురావాలన్న ఆలో చన మొదటగా చేసింది తామేనని కాంగ్రెస్‌పార్టీ శని వారం ట్వీట్ చేసింది. తాను 2010 ఏప్రిల్ 25న కేప్‌టౌన్ వెళ్ళానని, ఈ చీతా ప్రాజెక్టు ఆనాటిదని కాం గ్రెస్ ఎంపీ జైరామ్ రమేశ్ చెప్పారు.

# రాజధాని తీర్పుపై సుప్రీంకు ఏపి ప్రభుత్వం

### కేవియట్ పిటషన్లు దాఖలుచేసిన రైతులు

న్యూఢిల్లీ: అమరావతే రాజధాని అంటూ హై కోర్టు ఇచ్చిన తీర్పుపై ఏపి ప్రభుత్వం సుప్రీం కోర్టు లో సవాల్ చేసింది. రాజధానిపై చట్టాలు చేసే అధి కారం అసెంబ్లీకి లేదన్న హైకోర్టు తీర్పు శాసన వ్యవస్థను నిర్వీర్యం చేయడమేనని తమపిటిషన్‌లో పేర్కొంది. హైకోర్టు తీర్పుపై వెంటనే స్టే ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం సుప్రీంను కోరింది. తమవైపు న్యా యం లేదని తెలిసి కూడా ఎపిప్రభుత్వం సుప్రీంకు వెళ్లి వ్యూహాత్మక తప్పటడుగు వేసింది. సుప్రీంకోర్టు లో కనుక చుక్కెదురైతే మరోమారు మూడు రాజధా నులని అనే అవకాశం ఇక రాష్ట్రప్రభుత్వానికి ఉండదు.

### సుప్రీంలో కేవియట్ దాఖలు

రాష్ట్రరాజధాని అమరావతిపై ప్రభుత్వం సుప్రీం కోర్టుకు వెళ్లిన నేపథ్యంలో స్టే తెచ్చుకోవ డానికి వీల్లే కుండా రెండు కేవియట్ పిటిషన్లు దాఖలయ్యాయి. దియ్య రామకృష్ణ, మన్నవ సుబ్బారావు దాఖలు చేసిన ఈ పిటిషన్లపై సుప్రీం కోర్టు విచారణ జరిపింది. రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు తీర్పుపై ఒకవేళ అప్పీలు చేస్తే తమ వాదనలు వినకుండా ఉత్తర్వులు ఇవ్వొ ద్దని పిటిషనర్లు కోరారు. కాబట్టి ఇప్పుడు జగన్‌రెడ్డి ఏమిచేయాలని అనుకున్నా కుదరదు. రైతుల పిటిష న్‌పై విచారణ జరిపాకే ప్రభుత్వం వేసిన పిటిషన్‌పై విచారణ జరపాల్సి ఉంటుంది.

# గుజరాత్‌లో బీజేపీకి తగిన శాస్తి తప్పదు

### ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్

న్యూఢిల్లీ: గుజరాత్‌లో బీజేపీకి తగిన శాస్తి జరుగు తుందని ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) అధినేత, ఢిల్లీ ముఖ్య మంత్రి అరవింద్ కేజ్రీవాల్ హెచ్చరించారు. ఢిల్లీ వక్ఫ్ బోర్డు రిక్రూట్‌మెంట్‌లో అవకతవకలకు సంబంధించి ఆప్ ఎమ్మెల్యే అమానతుల్లా ఖాన్ ఇంట్లో ఏసీబీ అధి కారులు సోదాలు చేసిన తరువాత శుక్రవారం ఆయ ను అరెస్టుచేశారు. దీనిపై కేజ్రీవాల్ శనివారం ట్విటర్ వేదికగా స్పందించారు. బీజేపీపై నిప్పులు చెరిగారు. అరెస్టును ఆయన ఖండించారు. అమాను తుల్లా ఖాన్ అరెస్టు చట్టవిరుద్ధమన్నారు. 2 సంవత్సరాల 9 నెలల క్రితం కేసులో ఈ అరెస్టు జరిగిందని చెప్పారు. తొలు త సత్యేంద్ర జైన్‌ను అరెస్టు చేశారని, కోర్టు పదేపదే అడిగినప్పటికీ వాళ్లు ఎలాంటి సాక్ష్యాలు సమర్పించ



లేక పోయారని పేర్కొన్నారు. ఆ తర్వాత మనీష్ సిసోడియా ఇంటిపై దాడులు చేశారని, అక్కడ కూడా ఏమీ దొరక లేదననారు. ఇప్పుడు అమానతుల్లాను అరెస్టు చేశారని మండిపడ్డారు. మరి కొంతమంది ఎమ్మెల్యేలను కూడా అరెస్టు చేయవచ్చన్న అనుమానం వ్యక్తం చేశారు. కాగా, ఎమ్మెల్యేను అరెస్టు చేసి, పార్టీని అప్ర తిష్టపాలు చేసేందుకు జరిగిన కుట్రగా పేర్కొంటూ ఆప్ ట్వీట్ చేసింది.

### ఆయుధాల చట్టం కింద ఖాన్ వ్యాపారభాగస్వామి అరెస్ట్

అక్రమ ఆయుధాల చట్టం కింద అమానతుల్లా ఖాన్ వ్యాపారభాగస్వామి హమీద్ అలీని ఢిల్లీ పోలీసు లు శనివారం అరెస్టుచేశారు. ఒక పిస్తోలు, కొన్ని బుల్లెట్లు, రూ.12లక్షలు అతని నివాసం నుంచి స్వాధీ నం చేసుకున్నారు.






### గూగుల్ నుంచి ఊహించనివిధంగా
## రూ.1.9 కోట్ల ఎకౌంట్‌లో జమ




ఒమాహా: ఒమాహాలోని స్టాఫ్ సెక్యూరిటీ ఇంజనీర్ అయిన సామ్ కర్రీ తన ఖాతాలోకి గూగుల్ నుండి ఊహించని మొత్తం %వి%250,000 అందుకున్నాడు. యుఎస్‌లోని ఒమాహా మెట్రో ప్రాంతంలోని యుగా ల్యాబ్స్‌లో స్టాఫ్ సెక్యూరిటీ ఇంజనీర్ అయిన సామ్ కర్రీ తన ఖాతాలోకి గూగుల్ నుండి ఊహించని విధంగా %వి%250,000 అందుకున్న విషయాన్ని ట్విట్టర్ లో పోస్టు చేశాడు. కర్రీ బుధవారం ట్విట్టర్‌లో ఒక పోస్టు ద్వారా తన ఆనందాన్ని పంచుకున్నారు. గూగుల్ యాదృచ్ఛికంగా నాకు $249,999 పంపి 3వారాలకు పైగా గడిచింది, మద్దతు టిక్కెట్ పై నేను ఇంకా ఏమీ వినలేదు. మనం గూగుల్‌ని సంప్రదించడానికి ఏదైనా మార్గం ఉందా? అని పోస్టు చేశాడు.

న్యూస్‌వీక్ యొక్క నివేదిక ప్రకారం, అతను కొన్నిసార్లు బగ్ బౌంటీ హంటర్‌గా పనిచేస్తాడు. గూగుల్ వంటి కంపెనీలు తమ సాఫ్ట్ వేర్ లో బగ్‌లను కనుగొనడంలో సహాయం చేస్తాడు. మిస్టర్ కర్రీ ఎన్ పిఆర్ కి ఒక ఇంటర్వ్యూ ఇస్తూ గూగుల్ డబ్బును తిరిగి పొందాలని కోరితే తాను అందు బాటులో ఉంచుతానని చెప్పాడు. గూగుల్ తన పోస్టుకు సరిగ్గా స్పందించకపోతే, దానిపై పన్నులు చెల్లించకుండా ఉండటానికి అతను డబ్బును మరొక ఖాతాలోకి బదిలీ చేయాల్సి ఉంటుంది.

గూగుల్ ప్రతినిధి ఎన్ పిఆర్ న్యూస్ ఏజన్సీతో మాట్లాడుతూ, “మానవ తప్పిదాల ఫలితంగా మా బృందం ఇటీవల తప్పు పార్టీకి చెల్లింపు చేసింది. ప్రభావితమైన భాగస్వామి ద్వారా ఇది త్వరగా మాకు తెలియజేయబడింది... మేము ఆయనను అభినందిస్తున్నాము, దానిని సరిదిద్దడానికి మేము కృషి చేస్తున్నాము.” అని తెలిపారు.

డబ్బు మిస్టర్ కర్రీ ఖాతాలో 3 వారాలకు పైగా ఉందని గమనించాం. అతను ఏ మాత్రం ఖర్చు చేయలేదు. డబ్బును తిరిగి ఇచ్చేందుకు గూగుల్ కోసం వేచి ఉన్నాడు. మిస్టర్ కర్రీ అంచనా సరైన దే... గూగుల్ అనుకోకుండా డబ్బు చెల్లించింది.



## ఉక్రెయిన్ సైనికుల్లో స్ఫూర్తి నింపిన సంగీత కళాకారుడు

### సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన వీడియో

ఉక్రెయిన్: ప్రముఖ అమెరికన్ వయోలిన్ విద్వాంసుడు బిల్లీ ఎలిష్ స్ఫూర్తితో ఉక్రెయిన్ సైనికదళాల్లోని ఒక సంగీత కళాకారుడు సైనికుల్లో ఉత్సాహం నింపిన వీడియో ఇప్పుడు ఉక్రెయిన్‌లో వైరల్‌గా మారింది. ఇందుకు సంబంధించిన వీడియో సెప్టెంబర్ 16న పోస్ట్ చేయగా, ఇప్పటివరకు దీనికి 99,000 అప్ ఓట్లు, 68కామెంట్‌లు వచ్చాయి. యుద్ధం మధ్య, ఉక్రెయిన్ సాయుధ దళాలలో పనిచేస్తున్న వృత్తిపరమైన మ్యూజీషియన్ మోయిసీ బొండారెంకో అందమైన మెలోడీలను ప్లే చేయడం ద్వారా వారి సహచరుల మనసుల్లో ఉత్సాహం నింపే బాధ్యతను తీసుకున్నారు. దీనిపై ఒక రెడ్డిట్ వినియోగదారు తన ఖాతాలో ఒకచిన్న క్లిప్‌ను పోస్ట్ చేసారు. అమెరికన్ గాయకుడు బిల్లీ ఎలిష్ యొక్క లవ్లీ వయోలిన్ అందమైన రూపాన్ని ఒక సైనికుడు చూపాడు. వీడియోలో, సైనికుల సమూహం నేలపై కూర్చొని, వయోలిన్ వాద్యకారుడు బొండారెంకో వాయించే సంగీతాన్ని వింటోంది.

హృదయాన్ని కదిలించే వీడియో ఇంటర్నెట్‌లో హల్ చల్ చేస్తోంది. కొనసాగుతున్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నుండి సహచరుల్లో స్ఫూర్తి నింపేందుకు బొండారెంకో చేస్తున్న ప్రయత్నాన్ని ఉక్రెయిన్ ప్రజానీకం అభినందిస్తోంది. ఈ వీడియో సెప్టెంబర్ 16న పోస్ట్ చేయబడింది మరియు ఇప్పటివరకు దీనికి 99,000 అప్ ఓట్లు మరియు 68 కామెంట్‌లు వచ్చాయి.

## కోమటి జయరాంకు అపూర్వస్వాగతం

### ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలకు మినోపోలిస్ రాక

మినోపోలిస్(యుఎస్ఎ): ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో పాల్గొనేందుకు ఎన్ ఆర్ ఐ టిడిపి యుఎస్ ఎ కోఆర్డనేటర్ కోమటి జయరాం మినోపోలిస్ చేరుకున్నారు. మినోపోలిస్ లోని టిడిపి అభిమానులు, పార్టీ కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను యుఎస్ ఎ లోని దాదాపు 40 రాష్ట్రాల్లో జయరాం ఆధ్వర్యాన ఏడాది పొడవునా నిర్వహించాలని నిర్ణయించారు. ఈ ఏడాది మహానాడు నుంచి యుఎస్ లో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి.





# రాష్ట్రంలో జగన్‌కు అనుకూలంగా మాట్లాడేవారే లేరు

- క్షేత్ర స్థాయికి వెళితే నిజాలు తెలుస్తాయి
- ఆర్థిక పరిస్థితి బాగుంటే జీతాలు పెంచడానికి ఇబ్బందేంటి?
- అంగన్వాడీ-డ్వాక్రా సంఘాల అభివృద్ధిపై చర్చకు సిద్ధమా?
- టీడీపీ అంగన్వాడీ-డ్వాక్రా సాధికార సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత



అమరావతి:రాష్ట్రంలో జగన్‌రెడ్డికి అనుకూలంగా మాట్లాడేవారు ఒక్కరు కూడా లేరని, క్షేత్ర స్థాయికి వెళితే నిజాలు తెలుస్తాయని తెలుగుదేశంపార్టీ అంగన్వాడీ-డ్వాక్రా సాధికార సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత అన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. పాదయాత్రలో కూర్చుని పేటలు తిరిగి అందరికీ చెప్పి సంతమార్గాన అంగన్వాడీల సమస్యలు తీరుస్తానని చెప్పారు. జగన్‌రెడ్డి అధికారంలోకి రాగానే వరుస మాట తప్పను-మడమ తిప్పను అనిచెప్పి ఆ తరువాత పూర్తిగా మాటతప్పి,మడమ తిప్పారన్నారు. తనది మహిళా పక్షపాతి ప్రభుత్వం అని చెప్పి మహిళలను వంచిస్తున్నారని మండిపడ్డారు. మహిళలను అక్క చెల్లెమ్మలని, పిల్లలకు మేనమామనని చెప్పి ఓట్లు దండుకున్నారని, ఇప్పుడు మోసం చేస్తున్నారని నిప్పులు చెరిగారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎంత మంది మహిళలకు న్యాయం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు.

గతంలో అంగన్వాడీ కేంద్రాలు మనోవికాస కేంద్రాలుగా ఉండేవని,నేడు అవి సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతూ కనిపిస్తున్నాయని ఆవేదనవ్యక్తం చేశారు. అంగన్వాడీలు, ఆశావర్కర్లు, డ్వాక్రా మహిళలు తమ సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున కలెక్టరేట్ ముందు నిరసన తెలుపుతున్నా ప్రభుత్వంలో చలనంలేదన్నారు. అంగన్వాడీ-డ్వాక్రా సంఘాల అభివృద్ధిపై ఎవరు చర్చకు వచ్చినా చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. వైసీపీ కార్యకర్తలకు వాలంటీర్ల పేర్లతో ఉద్యోగాలు కట్టబెట్టారని చెప్పారు. తల్లిని, చెల్లిని రోడ్డు మీదకు గెంటేసిన వ్యక్తి మహిళలకు న్యాయం చేస్తారనుకోవడం అపోహేనన్నారు.

**చంద్రబాబు హయాంలో అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటు**

చంద్రబాబు హయాంలో మంచి సంకల్పంతో అంగన్వాడీ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంగన్ వాడీలను కార్పొరేట్ స్కూళ్లకు సమానంగా తీర్చిదిద్దారన్నారు. ప్రతి మహిళా తన కాళ్ళపై తాను నిలబడి కుటుంబాన్ని పోషించుకోవాలన్న సంకల్పంతో డ్వాక్రా గ్రూపులను ఏర్పాటు చేసినట్లుచెప్పారు. 2018 వరకు అంగన్వాడీ కార్యకర్తలకు గౌరవ వేతనం రూ. 4,200 ఉండగా, దాన్ని రెండు విడతల్లో రూ. 6,300 వరకు పెంచారు. జగన్‌రెడ్డి కేవలం వెయ్యి పెంచి చేతులు దులుపుకున్నారని మండిపడ్డారు.

జగన్‌రెడ్డి హయాంలో అంగన్వాడీలకు ఒరిగిందేమీలేదన్నారు. చిన్న పిల్లలకు పెట్టే అన్నం నాణ్యత లేదని చెప్పారు. అంగన్వాడీ టీచర్లు, ఆయాలకు ప్రతి నెలా జీతం ఇవ్వడంలేదన్నారు. మూడు, నాలుగు నెలలకు ఒకసారి 11, 12 వేల జీతం ఇస్తుంటే వారు ఏ రకంగా బతకాలని ప్రశ్నించారు. వారికి టీఏ, డీఏలు ఇవ్వడంలేదని చెప్పారు. భవనాలకు అద్దె, కరెంటు బిల్లులు చెల్లించడంలేదన్నారు. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత డ్వాక్రా గ్రూపులని సర్వనాశనం చేశారని మండిపడ్డారు. డ్వాక్రా పొదుపు సంఘాలు దాచుకున్న రూ.10 వేల కోట్లు, అభయ హస్తం రూ.2 వేల కోట్లు దోచేసి, మహిళా మార్ట్ పేరుతో సరికొత్త మోసానికి తెర తీశారని చెప్పారు. చంద్రన్న బీమా, కళ్యాణమిత్ర, పశు మిత్రని రద్దుచేశారన్నారు.

**పెరిగిపోతున్న లోన్ యాప్ వేధింపులు**

లోన్ యాప్ నిర్వాహకుల వేధింపులు తట్టుకోలేక రాజమండ్రిలో దుర్గారావు దంపతులు ఆత్మహత్య చేసుకున్నారని, వారి ఇద్దరు పిల్లలూ అనాథలయ్యారని చెప్పారు. ఈ పరిస్థితి చూస్తుంటే మనసు కలిచివేస్తుందన్నారు. రికవరీ ఏజెంట్లు ఇంటికొచ్చి బెదిరించడంతో అవమానం తట్టుకోలేక విద్యార్థిని హారిక ఆత్మహత్య చేసుకుందని, మంగళగిరిలో అప్పు చెల్లించిన వ్యక్తి అశ్లీల చిత్రాలు బంధువులకు పంపుతామని బెదిరించడంతో ప్రత్యూష అనే మహిళ ఆత్మహత్య చేసుకుందని తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా కడియంలో సతీష్ అనే పీజీ విద్యార్థి కూడా వారి వేధింపులకు గురైనట్లు చెప్పారు. పేద, బడుగు, బలహీన వర్గాలు, డ్వాక్రా సంఘాలకు రావాల్సిన బకాయిలు, పొదుపు డబ్బుల కోసం జగన్ ఇంటిని ముట్టడించైనా సాధించుకుంటామని ఆచంట సునీత హెచ్చరించారు.

# ప్రాథమిక హక్కులను రక్షించండి

- అనుమానితుల ఆస్తులు దొంగిలిస్తున్న పోలీసులు
- దర్యాప్తు సంస్థల వద్ద సీసీ కెమెరాలు అమర్చాలి
- ప్రభుత్వ సీఎస్‌కు హైకోర్టు న్యాయవాది గూడపాటి లక్ష్మీనారాయణ లేఖ



అమరావతి: ప్రజల ప్రాథమిక హక్కులను పరిరక్షించాలని కోరుతూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి హైకోర్టు ప్రముఖ న్యాయవాది గూడపాటి లక్ష్మీనారాయణ శనివారం లేఖ రాశారు. పోలీసులు, దర్యాప్తు సంస్థల వారు అనుమానితులను విచారించే సమయంలో సుప్రీం కోర్టు ఆదేశాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. పోలీసులు నిందితులను అరెస్టు చేసిన తరువాత వేధింపులకు గురిచేస్తూ శారీరక హింసకు పాల్పడుతున్నారని ఆరోపించారు. సీఐడీ(నేర పరిశోధక శాఖ), ఏసీబీ(అవినీతి నిరోధక బ్యూరో) వారు అనుమానితులను తలుపులు పగలగొట్టి మరీ అర్ధరాత్రి అరెస్టులు చేస్తూ మానవ హక్కులను ఉల్లంఘిస్తున్నారని తెలిపారు. విచారణ పేరుతో అనుమానితులను చిత్రహింసలు, భావోద్వేగ వేధింపులకు గురిచేస్తున్నట్లు వివరించారు. అరెస్టులు చేసే సమయంలో దర్యాప్తు సంస్థలు ఇష్టాను సారంగా వ్యవహరిస్తూ పౌరహక్కులకు భంగం కలిగిస్తున్నట్లు తెలిపారు.

**అనుమానితుల ఆస్తులు దోచుకుంటున్నారు**

అనుమానితులకు చెందిన డెస్క్ టాప్ కంప్యూటర్లు, ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌లు, ఐప్యాడ్‌లు వంటి వాటిని దోచుకుంటున్నారన్నారు. దర్యాప్తు సమయంలో దోచుకున్న వస్తువుల వివరాలు వారు రికార్డుల్లో నమోదు చేయడంలేదని తెలిపారు. విచారణ ప్రదేశాలలో సీసీ కెమెరాలు అమర్చడం లేదని, పోలీసులు, దర్యాప్తు సంస్థల అధికారులు, సిబ్బంది వారి శాఖను, హోదాను సంబంధించిన బ్యాడ్జీలు ధరించడంలేదని పేర్కొన్నారు. వారెవరో తెలియకుండా బొల్ల స్వంగా అరెస్టులు చేస్తున్నట్లు తెలిపారు. ఈ విధమైన చర్యలు సుప్రీం కోర్టు ఆదేశాలను ఉల్లంఘించడమేనన్నారు. అనుమానితులను విచారించే ముందు దర్యాప్తు సంస్థల వారు తమ తమ శాఖలు, హోదాలు తెలిపే బ్యాడ్జీలు ధరించాలని, కోర్టు ఆదేశాలకు కట్టుబడి విచారణ ప్రదేశంలో సీసీ కెమెరాలను అమర్చాలని, విచారణ దృశ్యాలను రికార్డు చేయాలని కోరారు. పోలీస్ స్టేషన్లు, దర్యాప్తు సంస్థల వద్ద సీసీ కెమెరాలు అమర్చే విధంగా చర్యలు తీసుకోవాలని గూడపాటి లక్ష్మీనారాయణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి రాసిన లేఖలో విజ్ఞప్తి చేశారు.

# టిడిపి నేతలపై దాడులు హేయమైన చర్య

## అడ్డగోలు దోపిడీనే వైసిపి ప్రభుత్వ సిద్ధాంతం ◆ ఉమ్మడి గుంటూరు జిల్లా సమన్వయ కమిటీ సమావేశం



గుంటూరు: విజయవాడలో కార్పొరేటర్ చెన్నుపాటి గాంధీపై వైసిపి కార్యకర్తల దాడి చేయడం, చంద్రబాబుపై కుప్పంలో దౌర్జన్యానికి పాల్పడటం హేయమైన చర్య అని తెలుగుదేశం పార్టీ తాడికొండ నియోజకవర్గ పరిశీలకులు దోలా బాలవీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. శనివారం గుంటూరులోని తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో ఉమ్మడి గుంటూరు జిల్లా సమన్వయ కమిటీ సమావేశం పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షుడు జివి ఆంజనేయులు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో దోలా బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ తెనాలి, సత్తెనపల్లి నియోజకవర్గాలలో పేదవాళ్ల పొట్ట నింపే అన్న క్యాంటీన్లను మూసివేయాలని గొడవలు సృష్టించడం అమానుషం. జగన్‌రెడ్డి నవరత్నాలు కోడి పలో రత్నంగా దాడులే దాడులు చేసి ప్రజలను దోచుకున్నారన్నారు. సత్తెనపల్లి, ప్రత్తిపాడులకు నియోజకవర్గ ఇంచార్జులను త్వరలో నియమించుకుంటామన్నారు. ఓటర్ల లిస్టులో చేర్పులు, తీసివేతలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేయాలని సూచించారు. జగన్ రెడ్డి బలహీనపడటం వల్లనే వైసిపి నాయకులు వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారన్నారు. నన్ను కూడా ఒక హరిజనుడికే పుట్టావా అని అసెంబ్లీ సాక్షిగా దూషించారన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కావటమే ఏకైక లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు పనిచేయాలని పిలుపునిచ్చారు.

### టిడిపిని అధికారంలోకి తెచ్చేందుకు కృషిచేయండి: ఏలూరి

బాపట్ల జిల్లా టిడిపి అధ్యక్షులు ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ మూడున్నర సంవత్సరాల వైసిపి పాలనలో తెలుగుదేశంపార్టీ నాయకులను, కార్యకర్తలను ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా ధైర్యంగా ఎదుర్కొన్నామన్నారు. ఎన్నికల సమయం దగ్గర పడుతున్నందున ప్రతిఒక్కరు కూడా పార్టీని అధికారంలోకి తేవడానికి కృషి చేయాలని సూచించారు. వైసిపి వారు ఓటర్ల లిస్టులో అవకతవకలకు పాల్పడుతున్నారు. ఓటర్ల లిస్టు మీద పూర్తి అధ్యయనం చేసి వైసిపి వారి కుయుక్తులను తిప్పికొట్టాలని తెలిపారు. నరసరావుపేట ఇంచార్జి చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ వైసిపి నాయకులు పేదల అసైన్డ్ భూములను కబ్జా చేయాలని చూస్తే ఎదుర్కొన్నామన్నారు. వైసిపి వాళ్ళు హత్యారాజకీయాలను ప్రోత్సహిస్తున్నారన్నారు. పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్‌బాబు మాట్లాడుతూ వైసిపి పార్టీ చేస్తున్న అక్రమాలను ధైర్యంగా ఎదుర్కోవాలి. పార్టీ నాయకులను, కార్యకర్తలను కాపాడు కోవడానికి అందరం ఐక్యంగా పోరాడాల న్నారు. మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ పార్టీలో నాయకులకు, కార్యకర్తలకు టీమ్ స్పిరిట్ పెరగాలన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తలు క్రమ శిక్షణతో పనిచేయాలన్నారు. వైసిపి ప్రభుత్వ ఆగడాలపై పోరాడటానికి మరింతస్ఫూర్తి పెంచుకోవాలన్నారు.

### వైసిపి దౌర్జన్యాలపై ఉమ్మడిపోరు

**శ్రావణ్‌కుమార్**

గుంటూరు జిల్లా టిడిపి అధ్యక్షుడు తెనాలి శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ విజయవాడలో కార్పొరేటర్ చెన్నుపాటి గాంధీపై దాడి చేయడం దుర్మార్గమన్నారు. వైసిపి పార్టీ దౌర్జన్యాలపై ఉమ్మడిగా పోరాడాలన్నారు. ఎన్నికల కమిషన్ వాలంటీర్లకు ఎన్నికల విధులు కేటాయించవద్దని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా ఈ ప్రభుత్వము వాలంటీర్లను అక్రమ మార్గంలో వినియోగించుకుంటున్నారు. తెలుగుదేశంపార్టీ నాయకులు అప్రమత్తమై వాలంటీర్లపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు జి.వి ఆంజనేయులు మాట్లాడుతూ వినుకొండ నియోజకవర్గములో 46 వేల సభ్యత్వాలను పూర్తి చేశామన్నారు. అందరు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వెంటనే పూర్తిచేయాలన్నారు. వైసిపి ప్రభుత్వము బనాయిస్తున్న తప్పుడు కేసులపై కౌంటర్ కేసులు వేయాలన్నారు.

### బోగస్ ఓట్లపై అప్రమత్తంగా ఉండండి: ఆలపాటి

మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ 2014 ఎన్నికలలో వైసిపి మీద మనం రాష్ట్రం మొత్తమ్మీద కేవలం 5లక్షల ఓట్ల తేడాతో విజయం సాధించిందన్నారు. బోగస్ ఓట్లపై ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తే రాష్ట్రంలో 25 లక్షల ఓట్లు బోగస్ ఓట్లుగా గుర్తించి తొలగించారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఉచిత బియ్యానికి రాష్ట్ర ప్రభుత్వం వసూలు చేసిందన్నారు. రైతులకు ఉపయోగపడని రైతు భరోసా కేంద్రాల వద్ద రైతులకు మద్దతుగా ఆందోళనా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రాజధాని రైతులకు మద్దతుగా నిలవాలన్నారు.

ఈ కార్యక్రమంలో నరసరావుపేట పార్లమెంట్ మాజీ సభ్యులు రాయపాటి సాంబశివరావు, బాపట్ల పార్లమెంట్ మాజీ సభ్యులు శ్రీరామ్ మాల్యాద్రి, మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్, తూర్పు ఇంచార్జి నసీర్ అహ్మద్, నరసరావుపేట ఇంచార్జి డా. చదలవాడ అరవిందబాబు, బాపట్ల ఇంచార్జి వేగేశన నరేంద్ర వర్మ, మాచర్ల ఇంచార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి, సీనియర్ నేతలు వై.వి ఆంజనేయులు, రాయపాటి శ్రీనివాసరావు, మన్నెం శివనాగమల్లేశ్వరరావు, పోతినేని శ్రీనివాసరావు, దేగల ప్రభాకర్, నందం అబద్దయ్య, పిల్లి మాణిక్యరావు, చిట్టాబత్తిన శ్రీనివాసరావు, దాసరి రాజామాస్టారు, చెన్నా సాంబశివారెడ్డి, యం. దారు నాయక్, లీమిసేని వందనాదేవి, బాషా జయప్రకాశ్ నారాయణ, షేక్ కరీముల్లా, కంపలపు బుచ్చి రాంప్రసాద్, నలగల రాజశేఖర్ బాబు, కనపర్తి శ్రీనివాసరావు, మక్కాని శ్రీనివాసరావు, దాసినేని శ్రీనివాసరావు, అంగోలు జోసఫ్ సునీల్ కుమార్, తూనుగుంట్ల సాయిబాబా, ఇనగంటి పెద్ద జగదీశ్, భీమవరపు సుబ్బారావు, దాల శ్రీనివాసరావు, షమీమ్ ఖాన్, వల్లెపు నాగేశ్వరరావు, యం.వి.వి సత్యనారాయణ, పెండుర్తి శ్రీనివాస్, కొనకళ్ల జగన్నాథరావు, సింహాద్రి కనకాచారి, దివి శివరాం, సోదరబోయిన ఏడుకొండలు, నవనీతం సాంబశివరావు, దాసరి ఉషారాణి, జవ్వ రామకృష్ణ, దూపాటి ఏసోబు, షేక్ ఫిరోజ్, నారపుశెట్టి పాపారావు, గుర్రంశాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# విశాఖలో ఉద్రిక్తతల నడుమ అన్నా క్యాంటీన్

● పేదలకు భోజనం అందించిన పల్లా శ్రీనివాస్



విశాఖ: విశాఖ నగరంలో శనివారం టీడీపీ మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమం ఉద్రిక్తతల నడుమ విజయవంతమైంది. పార్టీ ఆదేశాల మేరకు గాజువాకలోని ఓసి రోడ్డులో టీడీపీ శ్రేణులు అన్నాక్యాంటీన్‌ను ఏర్పాటు చేశారు. క్యాంటీన్ స్థలం మార్చాలంటూ తొలుత పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో పోలీసులు, టీడీపీ నేతలకు మధ్య వాగ్వాదం జరిగింది. పోలీసుల తీరుపై పల్లా శ్రీనివాస్ మండిపడ్డారు. అనంతరం రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పేదలకు పల్లా శ్రీనివాస్ స్వయంగా భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆకలితో ఉన్న పేదల కడుపు నింపడమే టీడీపీ లక్ష్యమని పేర్కొన్నారు. పేదల ఆకలి తీర్చాలనే టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. పేదల కడుపు నింపుతున్నందుకు ఎంతో ఆనందంగా ఉందన్న ఆయన... అధికారంలో లేకపోయినా అన్నక్యాంటీన్ల ఏర్పాటు చేసి అన్నదాన కార్యక్రమాలు చేపట్టిన ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వచ్చి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హూద్ హూద్ బాధితులకు న్యాయం చేయాలి

● జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన ఎంపీ రామ్మోహన్‌నాయుడు

శ్రీకాకుళం: హుద్ హుద్ గాయాలు బాధితులను ఇంకా వెంటాడుతూనే ఉన్నాయి. తీవ్ర తుపాన్ గాలులకు సర్వం కోల్పోయి రోడ్డునపడిన జనం.... ఇంకా ఆ రోడ్డుపైనే జీవనం వెళ్లదీస్తున్నారు. నిరాశ్రయుల కోసం విశాఖలో అత్యాధునిక వసతులతో గత ప్రభుత్వహయాంలోనే ఇళ్లు నిర్మించినా ఇప్పటికీ వాటిని బాధితులకు అందజేయలేదు. ఇళ్లకు సంబంధించిన సరైన న్యాయం ఇప్పటికి బాధితులకు జరగలేదని శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీకాకుళం రూరల్ మండలం కుందువానిపేట గ్రామంలోని బాధితులకు న్యాయం చేయాలని జిల్లా



కలెక్టర్ శ్రీకేశ్ లాఠ్కర్‌కు వినతిపత్రం అందజేశారు. బాధితులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గుండ లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి రైతులకు ఘనస్వాగతం పలకాలి

● పెడనలో వివిధ పార్టీ నేతలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించిన కొనకళ్ల





పెడన: అమరావతి రైతులు చేపట్టిన అమరావతి టూ అరసవల్లి మహా పాదయాత్రను సమిష్టిగా విజయవంతం చేద్దామని జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు కొనకళ్ల నారాయణరావు శ్రేణులకు సూచించారు. శనివారం ఆయన అధ్యక్షతన పెడన నియోజకవర్గంలో వివిధ పార్టీ నేతలతో, రైతు నాయకులతో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈనెల 23న అమరావతి రైతులు చిన్నాపురం నుండి పెడన నియోజకవర్గంలోని వివిధ గ్రామాల మీదుగా పాదయాత్ర చేస్తూ గుడ్లవల్లేరు చేరుకుంటారని, ఈ సందర్భంగా వారికి పెడనలో అన్ని పార్టీల నాయకులు, రైతు నాయకులు, పార్టీ శ్రేణులందరితో కలిసి రైతులకు ఘనస్వాగతం పలకాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పెడన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కాగిత కృష్ణప్రసాద్, బొడ్డువేముగోపాలరావు, బత్తిన దాసే రామ్, వంకర శ్రీనివాసరావు, కట్టా భోగేశ్వరరావు, ఉంగాల సుధాకర్, అప్పారావు, మండల పార్టీ అధ్యక్షులు సలపాటి వీరప్రసాద్, యక్కల శ్యామలయ్య, ఎదుగు తులసీరావు, జెడ్పీటీసీ అర్జా వెంకట నగేష్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# కొడాలి నాని పీఏ లక్ష్మోజీపై చర్యలు తీసుకోవాలి

● అమరణ నిరాహార దీక్ష చేపట్టిన వర్ల కుమార్ రాజా



పామర్రు: రాష్ట్రంలో వైసీపీ నాయకుల అరాచకం రోజు రోజుకు పెరిగిపోతుందని పామర్రు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ వర్ల కుమార్ రాజా ఆగ్రహం వ్యక్తం చేశారు. పెదపారుపూడి మండలం ఈదులమద్దాలి గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త కనుమూరి ఈశ్వరరావుపై కొడాలి నాని పీఏ లక్ష్మోజీ, అతని అనుచరులు చేసిన దాడిని ఖండించారు. దాడికి పాల్పడిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అమరణ నిరాహార దీక్ష చేపట్టారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని లేకుంటే రాబోయే రోజుల్లో తీవ్రమైన పరిణామాలుంటాయని ఆయన హెచ్చరించారు.

# ప్రజావ్యతిరేక పాలనకు చరమగీతం పాడాలి : ముద్దరబోయిన



నూజివీడు: మన-ఇంటికి మన-ముద్దరబోయిన కార్యక్రమంలో భాగంగా నూజివీడు పట్టణం 31వ వార్డులో నూజివీడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు పర్యటించి జగన్‌రెడ్డి ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేసే ఇంటింటికి కరపత్రాలు పంచి వారిని చైతన్య పరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో నూజివీడు పట్టణ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు మల్లిశెట్టి జగదీష్, నూజివీడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముసునూరు రాజా, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ మండ శ్రీనివాసరావు, గోళ్ల దుర్గాదేవి, కందుల సత్యనారాయణ, షేక్ జిలాని, షేక్ కరీముల్లా, పారం సత్యనారాయణ, కందులపల్లి చెన్నారావు, దాసరి స్వామి, వేమూరి కృష్ణారావు, పారం ఏడుకొండలు, దువ్వూరెడ్డి వెంకటరావు, చిప్ప రాంప్రసాద్, రాయి రంగారావు, షేక్ ముభాని, సయ్యద్ షబ్బీర్, షేక్ మునాఫ్, ముళ్లపూడి రామారావు, తంరక మాణిక్యాలరావు, కాటూరి దుర్గాప్రసాద్, సిరెడ్డి వెంకట సత్యనారాయణ, చిన్నం సత్యనారాయణ, షేక్ మదీన్, షేక్ భాజావలి, వజీర్, కృష్ణ, దాసరి సూర్య కుమార్, నల్లి బోయిన కోటేశ్వరరావు, మరీదు వీర వరప్రసాద్, పాముర్తి పూర్ణచంద్రరావు, లోకాల సతీష్, తేనేటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

NTR TRUST
WE WORK THE TALK!

# న్యూట్రిఫుల్

Nutriful

ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా సమతుల్య ఆహారం, వ్యాయామంతో పాటు, ఆరోగ్యకరమైన జీవన విధానాలపై సూచనలను అందిస్తుంది "న్యూట్రిఫుల్"

## న్యూట్రిఫుల్ ప్రయాణాన్ని ప్రారంభించండి

డైట్ ప్లాన్

ఫిట్‌నెస్ ప్లాన్

న్యూట్రాస్యూటికల్స్ సలహాలు

జీవనశైలి మార్పులు



మధుమేహ నియంత్రణ



కొలెస్ట్రాల్ నియంత్రణ



బరువు తగ్గడం లేదా పెరగడం

న్యూట్రిఫుల్ యాప్‌ని డౌన్‌లోడ్ చేసుకోవడానికి స్కాన్ చేయండి

న్యూట్రిఫుల్ గురించి మరింత సమాచారం కొరకు

+91 888 111 0468కి

వాట్సాప్ చేయండి